SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 213 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 12 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## ఇతర నగరాల్లోనూ దాడులకు కుట్ర

- 26/11 మారణహోమం తరహాలో జరపాలని రాణా ప్రణాళికలు
- కోర్టుకు నివేదించిన ఎన్ఐఏ

**సమయం న్యూస్, దిల్లీ:** ముంబయి ఉగ్రదాడి (26/11) ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ రాణా.. అదే తరహాలో భారత్‌లోని బహుళ నగరాల్లో మారణహోమానికి భారీ ప్రణాళికలు రచించాడని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పేర్కొంది. సంబంధిత వివరాలను వెలుగులోకి తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపింది. ఇన్నేళ్లూ అమెరికాలో ఉన్న తరువాయి 2లో





## ఫ్యూచర్ సిటీకీ మెట్రో

- విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- పర్యాటక ఆకర్షణగా మీరాలం చెరువు
- ఆర్ఆర్ఆర్ సమీపంలో డ్రైపోర్ట్ నిర్మాణం
- లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావ్ పులే విగ్రహం
- సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

2లో

## బీసీల సంక్షేమానికి రూ.48 వేల కోట్లు

- పూలే స్ఫూర్తితోనే సుపరిపాలన అందిస్తున్నాం
- పీ4లో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం
- ఆగిరిపల్లి 'ప్రజావేదిక'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో




## ఆ భూముల్లో రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

- టీజీఐఐసీకి కంచ గచ్చిబౌలి భూముల హక్కు బదిలీ చేయకుండానే బ్యాంకు రుణం
- ఈ వ్యవహారంలో సూత్రధారి ముఖ్యమంత్రి
- సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ కేంద్ర సంస్థలకు ఫిర్యాదు చేస్తాం: కేటీఆర్
- ఇందులో భాజపా ఎంపీ ప్రమేయమూ ఉందని ఆరోపణ

2లో





## 'భూభారతి'... వస్తోంది!

- ధరణి స్థానంలో రానున్న నూతన పోర్టల్
- ప్రభుత్వం ఉత్తర్వులు

**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణలో నూతన రెవెన్యూ చట్టం అమల్లోకి రానుంది. ఆర్వోఆర్ 2020 స్థానంలో ఆర్వోఆర్ 2025 'భూభారతి' చట్టాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అమల్లోకి తీసుకురానున్నారు. దీంతోపాటు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్ల పోర్టల్ 'ధరణి' స్థానంలో భూభారతి పోర్టల్ సైతం అందుబాటులోకి రానుంది. ఈ నెల 14న హైదరాబాద్‌లోని శిల్పకళా

తరువాయి 2లో

## మూడు దశలు.. ముప్పతిప్పలు

### ఎల్ఆర్ఎస్‌ను వీడని సాంకేతిక సమస్యలు

- ముందుకు, వెనక్కి తిరుగుతున్న దరఖాస్తులు
- సమాధానం చెప్పలేక తలపట్టుకుంటున్న అధికారులు

**సమయం న్యూస్, హైదరాబాద్:** ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం) కోసం ప్రభుత్వం కల్పించిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను సాంకేతిక సమస్యలు వీడటం లేదు. ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. లేఅవుట్లకు సంబంధించి కొన్ని వందల దస్త్రాలు ఎల్ 2, ఎల్ 3 స్థాయిలో కనిపించక పోవడంతో ప్రక్రియ అసంపూర్తిగా నిలిచిపోతోంది. వివిధ దశల్లో జరగాల్సిన ఈ మొత్తం వ్యవహారం ఎక్కడికక్కడ ఆగిపోతుండటంతో దరఖాస్తుదారులకు సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయి సిబ్బంది నానాపాట్లు పడుతున్నారు. మొత్తంగా సాఫ్ట్‌వేర్ లోపాల కారణంగా ఉత్పన్నమవుతున్న ఈ సమస్యలు ఓటీఎస్ పథకం లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నాయి. స్థలాల క్రమబద్ధీకరణకు 25 శాతం రాయితీతో అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ అమలులో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని..పురపాలికల్లో ఉన్న సమాచారంతో సమన్వయం చేసేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ) తరువాయి 2లో



## ప్రతిపక్షాలకు.. 'పరివార్' ముఖ్యం

- వారణాసి పర్యటనలో ప్రధాని మోదీ విమర్శ

**సమయం న్యూస్,** వారణాసి: అధికార కాంక్షతో ఉన్నవారు సొంత కుటుంబాల అభివృద్ధిపైనే దృష్టి పెడతారని, తమ ప్రభుత్వం మాత్రం సమ్మిళిత ప్రగతి కోసమే పనిచేస్తోందని విపక్షాలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గం వారణాసిలో

తరువాయి 2లో






## 'అమ్మ పేరిట ఓ మొక్క'ను మేమూ అనుసరిస్తాం

- స్లొవేకియా అధ్యక్షుడి ప్రకటన
- భారత్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

2లో

## అవినీతి రహిత పాలనే లక్ష్యం

- ఇచ్చిన ఇళ్ల పట్టాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు : మంత్రి లోకేశ్

2లో



# ఫ్యూచర్ సిటీకీ మెట్రో

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీలోని 'యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ' వరకు 40 కి.మీ. మేర మెట్రో రైలు మార్గాన్ని విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని చారిత్రక మీరాలం చెరువును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయాలని, అందులోని దీవులను డెస్టినేషన్ వెడ్డింగ్‌కు చిరునామాగా తీర్చిదిద్దాలన్నారు. ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) సమీపంలో.. రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని సూచించారు. నెక్లెస్ రోడ్‌లోని ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న లేక్‌వ్యూ పార్కులో మహాత్మా జ్యోతిరావ్ పులే విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి శుక్రవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ అంశాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూఘాట్‌లో చేపట్టనున్న 'గాంధీ సరోవర్' పనులు, మీరాలం చెరువుపై నిర్మించతలపెట్టిన తీగల వంతెన డిజైన్లను ఆయన పరిశీలించి సూచనలిచ్చారు. మెట్రో రెండో దశ విస్తరణ సన్నాహాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం కోకాపేట నియోపోలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్ చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్‌పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్‌హయత్ నగర్ (7.1 కి.మీ.) మార్గాల్లో మొత్తం 76.4 కి.మీ. విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ''దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుంది. భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట వరకు పొడిగించాలి. దీనికి కూడా డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలి. ఇందులో హెచ్ఎండీఏ, ఎఫ్‌సీడీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ)ను భాగస్వాములను చేద్దాం.

*** 'మీరాలం'పై వంతెనకు జూన్‌లో టెండర్లు**

మీరాలం చెరువు ప్రాంతంలో రిసార్టులు, హోటళ్లు, వివాహాది శుభకార్యాలకు ఉపయోగపడే సౌకర్యాలతోపాటు పర్యాటక ఆకర్షణగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలి. బెంగళూరు జాతీయ రహదారిని, చింతల్‌మెట్‌ను కలుపుతూ చెరువుపై 2.5 కి.మీ పొడవున నాలుగు వరుసల్లో వంతెనను నగర సంస్కృతిని ప్రతిబింబించే ఆర్చ్‌లతో అద్భుతంగా నిర్మించాలి. దీనికి జూన్‌లో టెండర్లు పిలవాలి. ప్రభుత్వ నిధులతోనే రూ.500 600 కోట్లతో పనులు పూర్తి చేద్దాం. ఈ వంతెనను పక్కనున్న జూపార్కుతోనూ అనుసంధానం చేయాలి. జూ స్థాయిని పెంచే ప్రణాళికలపై సంబంధిత అధికారులతో చర్చించాలి. చెరువులోని మూడు పెద్ద దీవులను పీపీపీ పద్ధతిలో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుదాం. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా.. పక్షులకు స్వర్గధామంగా, జలపాతాలతో అభివృద్ధి చేద్దాం.

*** గండిపేట నుంచి 2 కి.మీ. వరకు..**

బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసే ఎత్తయిన మహాత్మాగాంధీ విగ్రహం చుట్టూ విశాలమైన స్మృతివనాన్ని అభివృద్ధి చేసే పనులకు డీపీఆర్ రూపొందించాలి. ఇప్పటికే పూర్తయిన హైడ్రాలజీ నివేదికను మరోసారి జాతీయ హైడ్రాలజీ సంస్థ (ఎన్ఐహెచ్)తో అధ్యయనం చేయిద్దాం. గండిపేట నుంచి 2 కి.మీ. పొడవున మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును మొదటి దశలో చేపడదాం. పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగితే మూసీ నది ఎంత అందంగా మారుతుందో తెలియజెప్పేలా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దుదాం.

*** మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి**

హైదరాబాద్‌విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి డీపీఆర్ తయారీకి కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఇటీవల ఆదేశించినందున ఆ పనులపై దృష్టి సారించాలి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ, దక్షిణ భాగం డీపీఆర్ త్వరగా పూర్తి చేయాలి. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌తో అనుసంధానించేలా హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనలు తయారు చేయండి. పంట కాలం పూర్తవుతున్నందున రైతులతో మాట్లాడి జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయాలి. ఔటర్ రింగు రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలి'' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశాల్లో సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, వికాస్ రాజ్, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ జేఎండీ గౌతమి, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి రూ.48 వేల కోట్లు



ఏలూరు: 'జ్యోతిరావ్ పులె ఆశయాలే స్ఫూర్తిగా కూటమి సర్కారు సుపరిపాలన సాగిస్తోంది. తెదేపాకు వెన్నెముకలా నిలిచిన బీసీల రక్షణకు, అభ్యున్నతికి కట్టుబడి ఉంటాం. బీసీల సంక్షేమానికి రూ.48 వేల కోట్లు ఖర్చు చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు ఆర్థిక దన్ను అందించేందుకు రూపొందించిన పీ4 కార్యక్రమం.. ఆర్థిక అసమానతలు రూపుమాపే బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో నిర్వహించిన జ్యోతిరావ్ పులె జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లిలో ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. 'పీ4 ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. సంక్షేమ వసతిగృహాలకు రూ.405 కోట్లు ఇచ్చాను. సివిల్స్, గ్రూప్ పరీక్షలు రాసే విద్యార్థులకు శిక్షణ శిబిరాలు, బీసీ స్టడీ సర్కిళ్లు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అమరావతిలో ఒక బ్యాచ్‌లో 500 మందికి ఉచితంగా సివిల్స్ శిక్షణకు కేంద్రాన్ని పెడుతున్నాం. డీఎస్సీ అభ్యర్థులకు సైతం ఉచిత శిక్షణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తాం. అప్పులు చేసి సంక్షేమం అమలు చేస్తే రాష్ట్రం కష్టాల్లో కూరుకుపోతుంది. అందుకే సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం' అని సీఎం వివరించారు.

**బీసీల రక్షణకు నాదీ పూచీ**

'పులె బాటలోనే ఎన్టీఆర్ మహిళల విద్యకు పెద్దపీట వేసి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెదేపా అధికారంలోకి వచ్చే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం మాదిరిగానే త్వరలో బీసీలకు సైతం రక్షణ చట్టం తీసుకొస్తాం. దీనిపై ఇప్పటికే సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. మళ్లీ 34 శాతానికి పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం. నాయీబ్రాహ్మణ, ఎంబీసీ ఫెడరేషన్, బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. బీసీ భవనాలు ఏర్పాటు చేస్తున్నాం. బీసీ విద్యార్థులకు గురుకుల పాఠశాలల ఏర్పాటుతోపాటు విదేశాల్లో చదువుకునేందుకు ఒక్కో విద్యార్థికి రూ.15 లక్షలు ఇస్తాం' అంటూ సీఎం భరోసా నింపారు. 'బీసీల ఆదాయం పెంచేందుకు కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పిస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు కోసం 2 కిలోవాట్లకు రూ.80 వేలు, 3 కిలోవాట్లకు రూ.98 వేల రాయితీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణుల వేతనం రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచాం' అని సీఎం చెప్పారు.

**వ్యక్తిత్వ హననాన్ని సహించను**

'సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారు. వ్యక్తిత్వ హననం చేస్తే వాళ్లకు అదే చివరిరోజు అవుతుంది. తప్పు చేసిన వారి విషయంలో చండశాసనుడిలా మారతా' అని చంద్రబాబు హెచ్చరించారు. 'వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని ప్రచారం నమ్మి మోసపోయా. అది గొడ్డలి వేటు అని ఆ తర్వాత కానీ తెలియలేదు. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత పాలనలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వం ఇస్తున్న స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోవద్దు' అని హితవు పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు సవిత, పార్థసారథి, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆ భూముల్లో రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం జరిగిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. టీజీఐఐసీకి కేవలం జీవో ద్వారా భూకేటాయింపులు మాత్రమే చేశారని, సాంకేతికంగా భూముల బదాలాయింపు ప్రక్రియ జరగనే లేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో థర్డ్ పార్టీ సంస్థలు కీలకంగా వ్యవహరించాయని, ఏ ప్రాతిపదికన ఆ సంస్థలను ఎంపిక చేశారో ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. భూ యాజమాన్య హక్కు ఎవరికి ఉందో తెలుసుకోకుండానే ఐసీఐసీఐ బ్యాంకు రూ.10 వేల కోట్ల రుణానికి బాండ్లు ఎలా ఇచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కుంభకోణం వెనుక సూత్రధారి ముఖ్యమంత్రేనని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. శుక్రవారం కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''ఇదొక నేరపూరిత కుట్ర. 'రిజర్వ్ ఫారెస్ట్' అని ప్రత్యేకంగా నిర్ధారించకపోయినా అడవులకు ఉండాల్సిన లక్షణాలు ఉన్నపక్షంలో యాజమాన్య హక్కులు ఎవరి పేరు మీద ఉన్నప్పటికీ దాన్ని అటవీ భూమిగానే గుర్తించాలని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. 1980 ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం అటవీ భూములను తాకట్టు పెట్టే లేదా అమ్మే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. ఒక భాజపా ఎంపీ సహకారంతో 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కంపెనీని ఇందులోకి తీసుకొచ్చారు. ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.169 కోట్ల కమీషన్ చెల్లించింది. ఆ తర్వాత 'బీకాన్ ట్రస్టీషిప్' అనే కంపెనీని ముందుపెట్టి తెర వెనుక కుట్రను అమలుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎకరం రూ.75 కోట్ల చొప్పున ఆ 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఇచ్చింది. తొలుత ఆ భూమి విలువను రూ.30 వేల కోట్లుగా ప్రకటించి, ఆ తర్వాత రూ.16,640 కోట్లకు కుదించింది. విలువను తగ్గించడం ద్వారా తమకు సంబంధించిన వారికి చవగ్గా భూములను కట్టబెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కుట్రపన్నారు. ఎలాంటి పరిశీలన చేయకుండానే, సేల్‌డీడ్ లేని భూమికి ఐసీఐసీఐ బ్యాంకు రూ.10 వేల కోట్ల విలువైన బాండ్లు ఇచ్చింది. దీనిపై సీబీఐ, ఆర్‌బీఐ గవర్నర్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్, సెబీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలకు మా పార్టీ తరఫున ఆధారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నాం'' అని కేటీఆర్ పేర్కొన్నారు. మరో రూ.60 వేల కోట్ల భూదోపిడీకి కూడా ప్రభుత్వం ప్రణాళికలు వేసిందని, ఇప్పుడు దీన్ని అడ్డుకోకపోతే ఆ వ్యవహారం కూడా కొనసాగే ప్రమాదం ఉన్నందునే తాము పోరాడుతున్నామన్నారు. పార్టీ తరఫున ప్రధానమంత్రిని, ఆర్థిక శాఖ మంత్రిని కలిసి ఈ మొత్తం వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

## ఇతర నగరాల్లోనూ దాడులకు కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

తహవ్వుర్ రాణాను భారత్ గురువారం విజయవంతంగా దిల్లీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అతణ్ని గురువారం రాత్రే పటియాలా హౌస్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతడిని 18 రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

*** రాణాతో అన్నీ చర్చించిన హెడ్లీ**

ఎన్ఐఏ తరఫున సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్ కోర్టులో వాదనలు వినిపించారు. ఒక్క ముంబయి లోనే కాకుండా.. పలు ఇతర నగరాలనూ లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడేలా రాణా అప్పట్లో ప్రణాళికలు రచించాడని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా 2008 నవంబరు 1321 మధ్య ఆగ్రా, దిల్లీ, కోచి, అహ్మదాబాద్, ముంబయిల్లో పర్యటించాడని తెలిపారు. ఆ కుట్రల వివరాలన్నీ బయటకు రావాలంటే.. రాణాను 20 రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించాలని కోరారు. ముంబయి దాడి కీలక సూత్రధారుల్లో ఒకడైన డేవిడ్ హెడ్లీ.. దాడులకు సంబంధించి ప్రతి అంశాన్నీ రాణాతో చర్చించాడని పేర్కొన్నారు. కుట్రలో పాక్ జాతీయులు ఇల్యాస్ కశ్మీరీ, అబ్దుర్ రెహ్మాన్‌ల ప్రమేయం గురించీ తెలియజేశాడని వివరించారు.

*** 24 గంటలకొకసారి వైద్య పరీక్షలు**

రాణాకు ప్రతి 24 గంటలకొకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని జడ్జి ఆదేశించారు. అంతకుముందు 'మీకు న్యాయవాది ఉన్నారా?' అని రాణాను జడ్జి ప్రశ్నించారు. లేరని అతడు చెప్పడంతో.. దిల్లీ న్యాయ సేవల ప్రాధికార సంస్థ నుంచి లాయర్‌ను సమకూరుస్తామని తెలిపారు. రాణా తరఫు న్యాయవాదిగా పీయూష్ సచ్‌దేవ నియమితులయ్యారు. కోర్టు నుంచి ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం తెల్లవారుజామున రాణాను తీసుకొచ్చారు.

## మూడు దశలు.. ముప్పతిప్పలు

(మొదటిపేజీ తరువాయి)

తో ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేయించారు. దరఖాస్తుదారుడి స్థలం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా, నిషేధిత జాబితాలో ఉందా అనేది ఈ సాఫ్ట్‌వేర్ విశ్లేషిస్తుంది.

**సాఫ్ట్‌వేర్ లోపాలతో..**

వాస్తవానికి మార్చి 31 నాటికే గడువు ముగిసిపోగా, ప్రభుత్వం ఏప్రిల్ చివరి వరకూ గడువు పొడిగించింది. క్రమబద్ధీకరణ కోసం మొత్తం 25,67,495 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 20,00,495 మందికి నిబంధనల మేరకు స్థలాలు ఉన్నట్లు నిర్ధారించి.. ఫీజు చెల్లించాలంటూ లేఖలు పంపారు. మార్చి చివరి నాటికి దాదాపు ఐదు లక్షల మంది సొమ్ము చెల్లించారు. ప్రభుత్వం గడువును మరో నెల పొడిగించడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు దీన్ని వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ దశలో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఈ మొత్తం ప్రక్రియ ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దశల్లో జరుగుతుంది. దరఖాస్తును ఎల్ 1 స్థాయిలో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, ఆర్ఐ వంటి వారు పరిశీలిస్తారు. అంతా సవ్యంగా ఉంటే దాన్ని ఎల్ 2కు, అక్కణ్నుంచి కమిషనర్ స్థాయిలో ఉండే ఎల్ 3కి పంపుతారు. అయితే ఎల్ 1 నుంచి ఎల్ 2కు వెళ్లిన దరఖాస్తులు చాలా సందర్భాల్లో వెనక్కి (మళ్లీ ఎల్ 1కు) వచ్చేస్తున్నాయని ఓ అధికారి వెల్లడించారు. 'ఎల్ 2 దశకు వెళ్లిన తర్వాత కొన్ని తిరస్కరణకు (రిజెక్ట్) గురవుతున్నాయి. అవసరమైన కొన్ని పత్రాలు లేవు (షార్ట్‌ఫాల్) అనే ఆప్షన్‌ను చూపుతున్నాయి తప్ప ఎల్ 3 దశకు వెళ్లడం లేదు. కొన్నిచోట్ల ఫీజు చెల్లించి, అంతా సవ్యంగా ఉందని నిర్ధారించిన (ప్రొసీడింగ్స్ జారీ అయిన) దరఖాస్తులు కూడా మళ్లీ పెండింగ్ జాబితాలో కనిపిస్తున్నాయి' అని ఆ అధికారి వాపోయారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు కొందరు అధికారులు తెలిపారు. 'కొందరికి తాము చెల్లించాల్సిన మొత్తం మైనస్‌లలో (10,000, 50,000 ఇలా) కనిపిస్తుండగా, మరికొందరికి వాస్తవంగా చెల్లించాల్సిన దానికంటే అధిక మొత్తం చూపుతోంది. ఆయా సాంకేతిక సమస్యలు ఎలా పరిష్కరించాలో అర్థం కావడంలేదు. ఎప్పటికప్పుడు సీజీజీని సంప్రదిస్తూ కొన్ని పరిష్కరిస్తున్నప్పటికీ కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని' వారు తెలిపారు.

## 'అమ్మ పేరిట ఓ మొక్క'ను మేమూ అనుసరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

బ్రటిస్లావా, వియన్నా: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'అమ్మ పేరిట ఓ మొక్క'ను నాటాలన్న పిలుపు స్లొవేకియాలోనూ ప్రతిధ్వనించింది. తమ దేశంలోనూ మోదీ పేర్కొన్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెలెగ్రిని ప్రకటించారు. స్లొవేకియాలోని పురాతన నగరం నిత్రాలో గురువారం మొక్క నాటే కార్యక్రమం సందర్భంగా భారత్‌లో 'మోదీ పిలుపు'ను పెలెగ్రినికి ఆ దేశ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వివరించారు. మధ్య ఐరోపా దేశం స్లొవేకియాలో మనదేశానికి చెందిన టాటా మోటార్స్ జేఎల్ఆర్ ప్లాంట్ నిత్రాలోనే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ కర్మాగారంలో పర్యటించిన అనంతరం అక్కడి స్థానిక పార్కులో పెలెగ్రిని, ముర్ము స్లొవేకియా జాతీయ వృక్షం లిండెన్ మొక్కను నాటిన సందర్భంగా భారత్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముర్ము..పెలెగ్రినికి తెలిపారు. గతేడాది ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరిట ఓ మొక్కను నాటాలని పిలుపిచ్చారు. పోర్చుగల్, స్లొవేకియాల్లో రెండేసి రోజుల చొప్పున అధికార పర్యటనలు చేపట్టిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వాటిని ముగించుకుని శుక్రవారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు.

## ప్రతిపక్షాలకు 'పరివార్' ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించిన ప్రధాని రూ.3,880 కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగసభలో మాట్లాడుతూ.. దేశానికి సేవ చేయడంలో తమ ప్రభుత్వం 'సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్' అంటుంటే, ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అంటున్నాయన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని, ఈ క్రీడల్లో రాణించడానికి యువత ఇప్పటినుంచే శిక్షణ ప్రారంభించాలని ప్రధాని సూచించారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక వారణాసిలో మోదీ జరిపిన 50వ పర్యటన ఇది. భోజ్‌పురిలో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని.. సామాజిక సంస్కర్తలు మహాత్మా జ్యోతిబా పులే, సావిత్రీబాయి పులే దంపతులకు నివాళులు అర్పించారు.

## అవినీతి రహిత పాలనే లక్ష్యం

తాడేపల్లి, మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా అవినీతి రహిత పాలన అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉండే వారికి ప్రస్తుతం ఇస్తున్న శాశ్వత ఇళ్ల పట్టాలు రూపాయి ఖర్చు లేకుండా వచ్చే వారం నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, అవసరమైతే రెండేళ్ల తర్వాత ఆ పట్టాను అమ్ముకొనేందుకు కూడా హక్కు కల్పించామని తెలిపారు. కానీ ఎవరూ ఇచ్చిన పట్టాను అమ్ముకోవద్దని, ఈ ప్రాంతం భవిష్యత్తులో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో శుక్రవారం జరిగిన 'మన లోకేశ్ మన ఇల్లు' కార్యక్రమంలో ఆయన మంగళగిరి రత్నాలచెరువు, తాడేపల్లి మహానాడు ప్రాంతాలకు చెందిన 1,030 కుటుంబాలకు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమ ఇచ్చి ఇళ్ల క్రమబద్ధీకరణకు పట్టాలు అందజేశారు.

## 'భూభారతి' వస్తోంది!

(మొదటిపేజీ తరువాయి)

వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా నూతన చట్టం, పోర్టల్‌ను ఆవిష్కరించేందుకు రెవెన్యూశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కొత్త చట్టం అమలు, నియమ..నిబంధనలపై అదే రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది.

**సాఫీగా అమలయ్యేలా మార్గదర్శకాలు**

ఈ ఏడాది జనవరి 9న 'రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్2025 భూభారతి' చట్టం రూపం దాల్చింది. 19 సెక్షన్లతో ఏర్పాటైన ఈ చట్టం అమలు దిశగా అప్పట్నుంచే ప్రభుత్వం కార్యాచరణ ఆరంభించింది. భూ యజమానులు సులువుగా కొత్త చట్టాన్ని వినియోగించుకునేలా సూచనలు, సలహాలు స్వీకరించింది. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, విశ్రాంత రెవెన్యూ అధికారులతో కార్యశాలలు నిర్వహించింది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో చట్టం అమలవుతున్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదురవుతాయనేది వారితో చర్చించింది. అప్పీళ్ల వ్యవస్థలు ఎలా ఉండాలి, ఎన్ని రోజుల్లో అప్పీళ్లు పూర్తిచేయాలి, పై అధికారులకు ఎన్ని రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలనే అంశాలపై చర్చించిన మీదట మార్గదర్శకాలు ఖరారు చేసింది. ఆబాదీ భూములకు హక్కులు, రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే పటం సమర్పణ, భూములకు గుర్తింపు సంఖ్య 'భూధార్' తదితర కీలకమైన సేవల అమలుకు కూడా కొత్త చట్టంలో మార్గదర్శకాలున్నాయి. గ్రామ, మండల స్థాయిలో ఉచితంగా సేవలు అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థ, ల్యాండ్ ట్రైబ్యునళ్ల ఏర్పాటు, వివిధ స్థాయిల్లో నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలనూ ఈ చట్టంలో పొందుపరిచారు.



## నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడికి రూ.51,000 విరాళం

* **శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.**

శివంపేట్ ఏప్రిల్ 11 (సమయం న్యూస్) : శివంపేట్ మండల్ లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడి కి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 51,000 లు విరాళం అందజేశారు. ఈ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వి కుమార్ ఆర్ శ్రీకాంత్ రెడ్డి బి.ఆంజనేయులు యూ. రవి వి.ప్రశాంత్ రెడ్డి కృష్ణ బి. ఆంజనేయులు యూ.ఆంజనేయులు మల్లయ్య కుమార్ జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవి రామ్ రెడ్డి శివులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దె శివయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

* **శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**



శివంపేట్ ఏప్రిల్ 11 (సమయం న్యూస్) : శివంపేట్ మండల్ పోతులబోగూడ గ్రామానికి చెందిన గద్దె శివయ్య చనిపోయిన విషయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు గ్రామస్తులు ద్వారా తెలుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట్ మండల్ పాక్స్ ఛైర్మెన్ చింతల వెంకట్రాంరెడ్డి వారి కుటుంబానికి 5000 లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంద ప్రవీణ్, సీనియర్ నాయకులు బి శరబాయ పటేల్, డప్పు నర్సింలు, కుమ్మరి నర్సింలు, బిక్షపతి, చాపల దుర్గులు, దాసరం కిష్టయ్య,యూత్ నాయకులు ఎం నిఖిల్,మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

* **జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి**
* **జయంతి ఉత్సవాలలో పలువురు వక్తలు**



కరీంనగర్, ఏప్రిల్ 11, సమయం న్యూస్ : సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిం చాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా గల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ సహా పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వంటి సంఘసంస్కర్తల కృషివల్లే నేటి సమాజం చైతన్యవంతంగా ఉందని అన్నారు. సమాజ రుగ్మతలను, మూఢాచారాలను అస్పృశ్యతలను రూపుమాపిన జ్యోతి రావు పూలే ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కుల గణన చేపట్టిందని, బీసీల రిజర్వేషన్ కోసం చర్యలు తీసుకున్నదని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ ముందు గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చౌరస్తాను అభివృద్ధి చేస్తామని, ఇందుకు 15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నగరంలోని మహాత్మా గాంధీ, జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహ కూడళ్లను కూడా అభివృద్ధి పరుస్తామని అన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బహుజనులకు చదువే అభివృద్ధి మార్గమని సూచించి ఆనాటి రోజుల్లో మహిళా చదువును ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసిన రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడంతోపాటు మహిళా పాఠశాలలను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. భర్త మరణించిన స్త్రీలకు ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించారని, ఆడపిల్లల భ్రూణ హత్యలను నివారించాలని తెలిపారు. సమాజాభివృద్ధికి ఎంతో కష్టపడిన పూలే త్యాగాలు మరువలేనివని, ఆయన మార్గాన్ని ఆచరించాలని అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆనాటి కాలంలో ప్రజలను చైతన్యం చేయడంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడమే కాకుండా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన పూలే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల, మత, వర్ణ, లింగ భేదాలను రూపుమాపి అభివృద్ధికి చదివే మూలమని చాటి చెప్పిన మహనీయుడు పూలే అని అన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని సమసమాజ స్థాపనకు కృషిచేసిన పూలే స్ఫూర్తిని, ఆశయాలను భావితరాలు కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే రాసిన పుస్తకాన్ని, తెలుగు, ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారు లు, ప్రజలు పాల్గొన్నారు.



## ధ్వజ స్తంభం కోసం రూ. 21,000 లు విరాళం

* **శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.**

శివంపేట్ ఏప్రిల్ 11(సమయం న్యూస్) : శివంపేట్ మండల్ లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో హనుమాన్ ఆలయం ముందు ధ్వజ స్తంభం ప్రతిష్టపన మహోత్సవానికి ఆహ్వానం మేరకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రావడం జరిగింది. ఈ సందర్భంగా ధ్వజ స్తంభం కోసం రూ. 21,000లు విరాళం అందజేశారుఈ గ్రామంలో ఎటువంటి కార్యక్రమానికి అయిన నా వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వి కుమార్ ఆర్ శ్రీకాంత్ రెడ్డి బి.ఆంజనేయులు యూ.రవి వి.ప్రశాంత్ రెడ్డి కృష్ణ బి. ఆంజనేయులు యూ.ఆంజనేయులు మల్లయ్య కుమార్ జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రవి రామ్ రెడ్డి శివులు తదితరులు పాల్గొన్నారు.


# గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

* **జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి**
* **జయంతి ఉత్సవాలలో పలువురు వక్తలు**

కరీంనగర్, ఏప్రిల్ 11, సమయం న్యూస్ : సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా గల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ సహా పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వంటి సంఘసంస్కర్తల కృషివల్లే నేటి సమాజం చైతన్యవంతంగా ఉందని అన్నారు. సమాజ రుగ్మతలను, మూఢాచారాలను అస్పృశ్యతలను రూపుమాపిన జ్యోతి రావు పూలే ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కుల గణన చేపట్టిందని, బీసీల రిజర్వేషన్ కోసం చర్యలు తీసుకున్నదని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ ముందు గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చౌరస్తాను అభివృద్ధి చేస్తామని, ఇందుకు 15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నగరంలోని మహాత్మా గాంధీ, జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహ కూడళ్లను కూడా అభివృద్ధి పరుస్తామని అన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బహుజనులకు చదువే అభివృద్ధి మార్గమని సూచించి ఆనాటి రోజుల్లో మహిళా చదువును ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసిన రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడంతోపాటు మహిళా పాఠశాలలను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. భర్త మరణించిన స్త్రీలకు ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించారని, ఆడపిల్లల భ్రూణ హత్యలను నివారించాలని తెలిపారు. సమాజాభివృద్ధికి ఎంతో కష్టపడిన పూలే త్యాగాలు మరువలేనివని, ఆయన మార్గాన్ని ఆచరించాలని అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆనాటి కాలంలో ప్రజలను చైతన్యం చేయడంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడమే కాకుండా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన పూలే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల, మత, వర్ణ, లింగ భేదాలను రూపుమాపి అభివృద్ధికి చదివే మూలమని చాటి చెప్పిన మహనీయుడు పూలే అని అన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని సమసమాజ స్థాపనకు కృషిచేసిన పూలే స్ఫూర్తిని, ఆశయాలను భావితరాలు కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే రాసిన పుస్తకాన్ని, తెలుగు, ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారు లు, ప్రజలు పాల్గొన్నారు.






## అంబర్ పేట లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

అంబర్ పేట, ఏప్రిల్ 11, సమయం న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా అంబర్ పెట్ డివిజన్ అలికేఫ్ చౌరస్తాలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలియజేసిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ అంటరాని తనం కులవివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు, సమాజంలో సగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గలవెత్తిన యుగపురుషుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కాలేరు

అంబర్ పేట,ఏప్రిల్ 11, సమయం న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబర్ పేట నియోజక వర్గంలోని అలీ కేఫ్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ, అస మానతలు లేని సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి పూలే. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని గ్రహించి,తన సతీమణికి విద్యాభ్యాసం కల్పించి మొట్టమొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టి సమాజానికి మార్గం చూపారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు సి.చంద్రమోహన్, గోల్నాక డివిజన్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, కాచిగూడ డివిజన్ అధ్యక్షులు భీష్మ దేవ్ ,నల్లకుంట డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిరదని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికాలోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడిరచింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీరాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడిరది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహసనోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

# నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

: రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం
- అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు



కరీంనగర్, ఏప్రిల్ 11 సమయం న్యూస్ : నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయల తో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు. చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. బీసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తా మని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని,

ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



సమయం న్యూస్ ఏప్రిల్ 11, వెల్దుర్తి : ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారి కృష్ణ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతిని పురస్కరించుకుని వెల్దుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి కృష్ణ తన సిబ్బందితో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, మండల రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్





బోధన్. ఏప్రిల్ 11. (సమయం న్యూస్) : తేదీ 1242025 నాడు బోధన్ లో శ్రీ మారుతి మందిరం , అంబేద్కర్ చౌరస్తా, RTC బస్టాండ్, శ్రీ మారుతి మందిరం వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఈ రోజు తేదీ 11 4 2025 నాడు బోధన్ లోని అప్నా ఫంక్షన్ హాల్ లో నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, IPS., గారు హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు వివరించారు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపు కోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. డ్రోన్ల ను నిషేధించటం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో హనుమాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం హనుమాన్ ర్యాలీ జరిగే రూట్ ను పర్యవేక్షించారు. ఈ సమావేశంలో బోధన్ ACP శ్రీ పి. శ్రీనివాస్ , SHO బోధన్ టౌన్ వెంకట్ నారాయణ, రూరల్ CI విజయ్ బాబు, ట్రాఫిక్ CI చందర్ రాథోర్డ్, రుద్రూర్ CI కృష్ణ , రూరల్ SI మచ్చందర్ రెడ్డి , ఏడపల్లి SI వంశీ, రెంజల్ SI చంద్ర మోహన్, వర్ని SI మహేష్, రుద్రూర్ SI సాయన్న, కోటగిరి SI సందీప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

నర్సాపూర్ ఏప్రిల్ 11, (సమయం న్యూస్) : నర్సాపూర్ మండల కేంద్రంలోని రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలం తాగునీరు టెంట్ సౌకర్యం తో పాటు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలను కల్పించాలని వరి ధాన్యం తూకం వేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు,రాష్ట్రప్రభుత్వం ప్రస్తుత పంటకు మద్దతు కల్పిస్తూ బోనస్ పూర్తిగా అందజేయాలని అలాగే రైతు భరోసా చాలా మంది రైతులకు అందలేదని తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ శ్రీనివాస్ ,స్థానిక మాజీ సర్పంచ్ చెందాగౌని వెంకటేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,మహేష్ గౌడ్ ,కురుమ నవీన్,శేకయ్య, ఎర్ల కనకయ్య,శేఖర్ గౌడ్, ప్రవీణ,మంగ ,మహేశ్వరి, అందూరి గణేష్ , మానయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్' అమలుపై సన్నాహక సమావేశం



కరీంనగర్, ఏప్రిల్ 11, సమయం న్యూస్ : అతి త్వరలో ప్రారంభించనున్నఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం అమలుపై శుక్రవారం కరీంనగర్ జిల్లా ఎల్ ఎం డి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరు మండలాలకు ఎంపీడీవోలు, తహసీల్దార్లతోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నఉద్దేశంతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు తోడ్పాటునందించాలని కోరారు. గ్రామ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయానికి ప్రత్యేకమైన యాప్ను రూపొందిచామని, ఈ యాప్ ద్వారా ప్రజల నుంచి వచ్చే విన్నపాలను పరిష్కరించేందుకు రోజుకు మూడు గ్రామాలకు ప్రత్యకంగా తయారు చేయించిన వాహనంలో అధికారులతో కలిసి వెళ్లడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు యాప్ ద్వారా తెలియజేసిన సమస్యల గురించి తెలుసుకొని అప్పటికప్పుడు వాటిని పరిష్కరిం చాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. మంచి ఉద్దేశంతో చేపట్టే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని, సమస్యల పరిష్కరించేందుకు పాటుపడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రకాశ్, మంజులా భార్గవి, తహశీల్దార్లు కె.వరలక్ష్మి, బత్తుల భాస్కర్, విజయ్ కుమార్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, వై.శశికళ, డిప్యూటీ తహసీల్దార్లు సమ్మయ్య, నర్సింహచారి, గోపాల్, సత్యనారాయణ, ఏఈలు సురేందర్ రెడ్డి, స్నేహాజ్యోతి, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, సంతోష్తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

*** అల్గునూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా..**

*** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో రూ. 105 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ఇప్పటికే అల్గునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా గ్రామ అవసరాలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానన్నారు. నియోజకవర్గ నిధులతోనే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్గునూరు శరవేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోగల ఈ గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడతాన న్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల నిమిత్తం ఇప్పటికే కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బందారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్. కంది అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, అనోహర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

*** పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 143 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పేదలకు అండగా ఉంటూ వారి కోసం అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తున్నదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇస్తున్న ఆర్థిక సహాయాలు వారి అవసరాలను కొంత మేరకు తీర్చగలుగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొండ్ర సురేష్, కనకం అశోక్, ఇర్ఫాన్, బండి మల్లేషం, రెవెన్ ఇన్ స్పెక్టర్ కె.రాములు, జూనియర్ అసిస్టెంట్లు మహ్మద్ అజహర్, శారద, నాగరాణి, రికార్డు అసిస్టెంట్లు వీరేందర్, బాపుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

బోధన్ . ఏప్రిల్ 11. సమయం న్యూస్ : నేడు మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు బోధన్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు

1) పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు
2) రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.
3) 5S విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.
4) వాహనాల పార్కింగ్ చూసారు.
5) రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.
6) గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.

7) సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు

8)గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

9)సిబ్బంది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనరు.

ఈ సందర్భంగా బోధన్ ACP శ్రీనివాస్, బోధన్ టౌన్ SHO వెంకట్ నారాయణ లు పాల్గొన్నారు.

# నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం



సమయం న్యూస్: ఏప్రిల్ 12 : జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ మహానగరానికి జలమండలి ఎన్నోవ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు మోటార్ల బిగించుకోవడం జలమండలి అధికారుల దృష్టికి వచ్చింది. దీని వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతోంది. ఇలా చేయడం చట్టరీత్యా నేరం. ఈ నేపథ్యంలో జలమండలి విజిలెన్స్ అధికారులు క్రమంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జలమండలి పైపు లైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి జలమండలి విజిలెన్స్ సిబ్బంది మోటార్లు సీజ్ చేసారు. శుక్రవారం రోజున ఓ అండ్ ఎం డివిజన్ నంబర్ 2, మూసారాంబాగ్ సెక్షన్ పరిధిలోని శాలివాహన నగర్ రోడ్ నంబర్ 12,13,14 ప్రాంతాల్లో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 8 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే, వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది. ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ (మేడ్చల్ మల్కాజ్ గిరి) సమయం న్యూస్ ఏప్రిల్ 12 : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి వారింట జరిగే శుభకార్యాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని అన్నారు.

# భూమి వివరాలు ఎంతో సులభం

*** ఎన్ ఆర్ ఎస్ సీ తో హైడ్రా ఒప్పందం.**

*** ఎంఓయూ పై ఇరు సంస్థలు సంతకం**




**సమయం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 12:** ఓఆర్ ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది. ఎక్కడ చెరువు ఉంది.. ఆ చెరువు విస్తీర్ణం ఎంత, కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది. ఈ క్రమంలో ఎన్ ఆర్ ఎస్ సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)తో హైడ్రా శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు శాఖలకు చెందిన పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల వివరాలతో పాటు.. చెరువుల హద్దులు అందుబాటులో ఉంటే ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందని ఇరువురు ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ప్రముఖ విద్యా సంస్థలకు చెందిన నిపుణులతో 100 శాతం నమ్మకమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకు రావడంలో ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ ఆర్ ఎస్ సీ తో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు. చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్ద యెత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరు గాంచుతుందని అన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

*** ఎన్ ఆర్ ఎస్ సీ తో ఒప్పందం.. ఫలితాలు:**

విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్ & GIS సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి NRSC సాంకేతిక మద్దతును HYDRAA బృందానికి అందిస్తుంది. భువాన్ పోర్టల్లో ఉన్న TCUR పరిధిలో విపత్తు నిర్వహణ మరియు నీటి వనరుల రక్షణకు సంబంధితంగా ఉండే అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం NRSC అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ - 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా TCUR ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, ఏప్రిల్ 11: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి, బెజగామ, బయ్యారం తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూ.500 రూపాయలు బోనస్ ని ఇస్తుందని సన్న బియ్యం పండించి రైతులు భువనేశ్వర్ పొందాలని సూచించారు. రైతులు కష్టించి సాగుచేసిన దళారుల పాలు చేయవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమాలలో నాయకులు శివారెడ్డి, సుఖేందర్ రెడ్డి, కుమార్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బెజగామ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ సభను జయప్రదం చేయాలి

*** దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు యాదవ రెడ్డి పిలుపు..**

రాయపోల్, ఎప్రిల్, ససమయం న్యూస్ : ఎప్రిల్ 11.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన పార్టీ రజితో సభను జయప్రదం చేయడానికి గ్రామ గ్రామాన ప్రజలు. యువకులు. మహిళలు. తెలంగాణ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేసి తెలంగాణ ఆత్మగౌరవాణి చాటి చెప్పి ఢిల్లీ పెద్దలకు గుణపాఠం చెప్పే విధంగా సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు . దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సరువ



గారి యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన హైమద్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాలపై కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలుగా కెసిఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్ని రంగాల్లో పెద్ద పీట వేసి వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడని గుర్తు చేశారు. ఆచారణకు మించి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ. రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్లు. యువతకు ఉపాధి. నిరుద్యోగులకు జాబు కాలండర్ రైతు సంక్షేమాలకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని. దీంతో ఆ పార్టీ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ కోల్పోతుందని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే మల్లన్న సాగర్. కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మించినప్పటికీ వాటిని వినియోగంలోకి తీసుకురావలసిన ప్రభుత్వం హైదరాబాదుకు తరలిస్తామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇక్కడి ప్రాంత రైతులు యాసంగిలో వరి సాగు చేసి వాటిని కాపాడుకోవడానికి సాగునీరు లేక నానా తండాలు పడుతున్నారని. పక్కనే ఉన్న మల్లన్న సాగర్. కొండపోచమ్మ ప్రాజెక్టు ఉన్నప్పటికీ తమకు నీరు రావడంలేదని ఆయా మండలాల్లోని రైతులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 27న నిర్వహించి రాజతోత్సవ సభకు గ్రామ గ్రామాన చలో వరంగల్ తరలివెల్లి తెలంగాణ ఆత్మగౌరవం చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాలు తెలంగాణ సస్యశ్యామలం చెందిందని. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కరెంటు కోతలు. ఎండిపోతున్న పంటలు. మంచినీటి కొరత అనేక సమస్యలు ఉన్నప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ టూర్ తప్ప రైతులకు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

# వైభవోపేతంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**కుత్బుల్లాపూర్ (మేడ్చల్ మల్కాజిగిరి) సమయం నవంబర్ ఏప్రిల్ 12 :** ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ . ఈరోజు 125 గాజుల రామారం డివిజన్ రావి నారాయణరెడ్డి కాలనీలో నూతనంగా నిర్వహించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వైభవోపేతంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు



ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, సాయిబాబా, ఆలయ చైర్మన్ గరువు వైకుంఠ రావు ఆచారి, అధ్యక్షులు సింహాద్రి మధు కిరణ్ ఆచారి, ఉపాధ్యక్షులు మురళీమోహన్ ఆచారి, ప్రధాన కార్యదర్శి చల్లపల్లి రవి ఆచారి, కోశాధికారి రాము ఆచారి, శ్రీనివాస్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర, దహనం

**గజ్వేల్, ఏప్రిల్ 11 :** గజ్వేల్ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. గురువారం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ లో దేశ ప్రధాని మోడీ చిత్రపటాన్ని తగలబెట్టడాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు అయిల మహేందర్, బండారు మహేష్ ల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తో శవయాత్ర నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మకు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ మీద 50రూపాయాలు పెంచారని మోదీ చిత్రపటం దహనం చేసిన కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు తగల బెట్టాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రూ. 500 రూపాయలకు ఇస్తామన్న గ్యాస్ సిలిండరు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెక్కీ గౌడ్, ప్రభాకర్, రాజు, స్వామి, గడ్డమీద ప్రశాంత్, మహిళా నాయకులు మమత, సరిత, భక్తమాల స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేయవద్దు

*** బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**

జిన్నారం ఏప్రిల్ 11 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్ర ని మున్సిపాలిటీగా మార్చే ప్రతిపాదనను వెంటనే విర మించుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయి కోటి రాజేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయం, ముందు ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం తహశీల్దార్ బిక్షపతి ,ఎంపీడీవో అరుణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నారం మండల కేంద్రంతో పాటు ఉన్న మిగతా గ్రామాలన్నీ పూర్తిగా గ్రామీణ ప్రాంతాలని, వ్యవసాయం మీద ఆధారపడి జీవనాన్ని కొనసాగించే ప్రాంతమని, మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తే ప్రజల పైన అధిక పన్నుల భారం మోపబడుతుందని అన్నారు వెంటనే ఈ ప్రతిపాదనలను విరమించుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పటాన్ చెరు జిహెచ్ఎంసి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, మాణిక్ యాదవ్, మాజీ సర్పంచ్ లు ఖదీర్, శివరాజ్, కొరివి ఆంజనేయులు, జనార్ధన్, ప్రభా కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే

*** మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

కాప్రా, సమయం న్యూస్ : మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి లో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది పూలే.

*** సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే**

చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను,



మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, మాజీ మండల శాసనసభ్యులు రామచంద్రరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, నిర్వాహకులు మల్లేష్ వంశరాజ్, యేటా భాస్కర్ ముదిరాజ్, సురేందర్ పెంచాల, సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్, రజినీకాంత్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, మణెమ్మ, బల్ రాజు, జాగృతి నాయకులు ఈగ సంతోష్ ముదిరాజ్, రాఘవరెడ్డి, మరి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీకే మహేష్ ముదిరాజ్, స్ఫూర్తి నాయకులు యాదగిరిరావు, సీనియర్ న్యాయవాది రవికాంత్ గౌడ్, బార్ ఆసోసియేషన్. ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, రహీం, కుందన పెల్లి నరసింహ, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేసిన నిత్య

రాయపోల్ ఏప్రిల్ 11.సమయం : తనతోచిన్నప్పటినుంచి చదువుకున్న తోటి విద్యార్థులకు తన జన్మదినం సందర్భంగా పరీక్షా ప్యాడులు పెన్నులు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని మాంతూర్ గ్రామానికి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాగిరెడ్డి కూతురు పుట్టినరోజు సందర్భంగా నిత్య చదువుకుంటున్న పాఠశాలలో విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష పెన్నులు.ప్యాడ్స్ పెన్సిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాతో చదువుకుంటున్న విద్యార్థులకు పెనులు ఫ్యాడ్లు అందించడం జరిగిందన్నారు గవర్నమెంట్ పాఠశాలలో కార్పోరేట్ దీటుగా ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తున్నారని వారి ఆశలను వమ్ము చేయకుండా పట్టుదల క్రమశిక్షణ చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన. విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పిస్తున్నారని. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి గుర్తింపు తెచ్చుకుంటే భవిష్యత్తులో మరింత రానించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నిత్య తల్లిదండ్రులు బాగిరెడ్డి పాల్గొన్నారు



## బోధన్ లో ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వారిని అదుపులోకి...

బోధన్. ఏప్రిల్ 11. సమయం న్యూస్ : బోధన్ లోని BTనగర్ ఏరియా లో షేక్ సయిద్ @ మాము అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారము మేరకు BT నగర్ లోని అతని ఇంటికి సయిద్ ఆన్‌లైన్ లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు .అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా తనకు నిజామాబాద్ కు చెందిన IPL క్రికెట్ బెట్టింగ్ ఆడించడానికి ముజీబ్, సచిన్ అను వారితో పరిచయము చేసుకొని వారి ద్వారా బోధన్ లో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడడానికి ముజీబ్ ID create చేసి అట్టి ID ద్వారా బోధన్ లో కొంత మంది యువకులు మరియు కాలేజీ పిల్లలను గుర్తించి వారికి తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయ మాటలు చెప్పి వారితో ఆన్ లైన్ లో డబ్బులు వసూలు చేసుకొని క్రికెట్ బెట్టింగ్ అడిన్చేవాడు , అలా వచ్చిన డబ్బులను నేను ముజీబ్ కి ఇచ్చేవాడిని, అలా ఆడిపించినందుకు షేక్ సయిద్ కి ముజీబ్ మరియు ఇతరులు కలిసి కమిషన్ 5% ఇచ్చేవారు అని చెప్పినాడు, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ సయిద్ ను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించనైనది, అతని వద్ద నుండీ మొబైల్ ఫోన్, బ్యాంక్ స్టేట్ మెంట్లు సీజ్ చేయటం జరిగింది . ఎవరైనా ఆన్ లైన్ బెట్టింగ్ కి పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బోధన SHO వెంకట్ నారాయణ తెలిపారు



## భార్యను వేధించి, హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి ఐదేళ్ళ కఠిన కారాగార శిక్ష

కాప్రా, సమయం న్యూస్: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పెళ్లి చేసుకుని తదనంతరం భార్యని తరచుగా వేధిస్తూ, భౌతిక దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన Cr.NO: 23/2020 కేసులో నిందితుడు, రామ హరి ప్రసాద్ s/o: లేట్ రామ గురవయ్య వయస్సు:47 సంవత్సరాలు, వృత్తి: తహశీల్దార్ CCLA నాంపల్లి, కులం: ఎస్సీ మాదిగ, R/o H NO: 581/2/1 భవానీ నగర్ కాలనీ, నాగారం (vi) కీసర, మేడ్చల్/మల్కాజిగిరి జిల్లా వాసిని, కుషాయిగూడలోని గౌరవ PSJ కోర్టు దోషిగా నిర్ధారించింది. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో U/S: 307 IPC మరియు కీసర స్టేషన్ SC NO: 1204/2021, ప్రకారం కుషాయిగూడ లోని మేడ్చల్/మల్కాజిగిరి జిల్లా గౌరవ PSJ కోర్టు న్యాయమూర్తి గారు ఈ రోజు అనగా 11/04/2024న నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి ఐదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ.10,000/ విధించడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవి కుమార్ గారు వాదనలు వినిపించారు.




## హనుమాన్ జయంతికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

మల్కాజిగిరి 11 ఏప్రిల్ (సమయం న్యూస్) ; చైత్ర పూర్ణిమ హనుమాన్ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని బోయినపల్లి లోని వారి కార్యాలయంలో మల్కాజ్గిరి 139 డివిజన్, వసంతపురి కాలనీ దుర్గామాత ఆలయ కమిటీ సభ్యుడు హరిగోపాల్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు ఏకే మురుగేష్,, యాదగిరి రెడ్డి,కె మోహన్ రెడ్డి, డా. సంతోష్ కుమార్, శేఖర్ మోరే, పవన్, తదితరులు ఉన్నారు,

## శాంతినగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ

బోధన్ పట్టణం, 11 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని అచన్ పల్లి కి చెందిన శాంతినగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ 2025 సందర్భంగా పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు ఉపయోగించి అనుబంధ ఆహారం తయారీపై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులు సన్నాహకంగా వంటకాలు చేసి ప్రదర్శనలో భాగంగా చూపించారు. అంగన్వాడి టీచర్లు కూడా పిల్లల తినబడే వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పరిసరాల్లో పెంచుకున్న తాజా ఆకుకూరలు, పెరటి తోటల్లోని కూరగాయలు పోషకాలు కలిగినవి కావడంతో వాటి వినియోగాన్ని ప్రోత్సహించారు. గర్భిణీ నమోదునుంచి బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకూ 1 వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ లో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై సమాచారం అందించారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోండి



గుమ్మడిదల, ఏప్రిల్ 11 (సమయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ ప్యారానగర్ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా రోజురోజుకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. తహసిల్దార్ కార్యాలయం ప్రజాభిప్రాయ సేకరణ కోసం నల్లవల్లి కొత్తపల్లి ప్యారా నగర్ గ్రామస్తులకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారా నగర్ గ్రామస్తులు డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను వినతుల రూపంలో తహసీల్దార్ కు తెలిపేందుకు ఆయా గ్రామాల ప్రజలు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. కాగా తహసీల్దార్ కార్యాలయానికి ప్రజలు వస్తున్న క్రమంలో నల్లవల్లి గ్రామ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ పోలీసులకు ప్రజలకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్డీవో రవీందర్ రెడ్డి, అదనపు ఎస్పీ సంజీవరావు నేతృత్వంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. అడ్డంకులను అధిగమించి పెద్ద సంఖ్యలో తహసిల్దార్ కార్యాలయానికి ప్రజలు తమ వినితులను ఇచ్చేందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పెగడాపల్లిలో...
# ఎల్లమ్మ జాతరలో అట్టహాసంగా కుస్తీ పోటీలు

* **విజేతగా నిలిచిన మహారాష్ట్ర నాందేడ్ వాసికి పది తులాల వెండి కడం బహుకరణ**
* **మొదటిసారిగా ఈ కుస్తీ పోటీలకు ఢిల్లీ నుండి వచ్చి పాల్గొని ద్వితీయ విజేతగా నిలిచిన మహిళా మల్లయోధురాలు**
* **మహిళ మల్లయోధురాలుని అభినందించిన గ్రామ కమిటీ సభ్యులు, ఇతర మల్ల యోధులు, గ్రామ ప్రజలు**





**బోధన్ రూరల్, 11 ఏప్రిల్, సమయం న్యూస్ :** చైత్ర మాస శుద్ధ పౌర్ణమి హనుమాన్ జయంతి సందర్భంగా బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఎల్లమ్మ జాతర నిర్వహణలో భాగంగా కుస్తీ పోటీలను ఆనవాయితీగా గ్రామంలో ఎల్లమ్మ మందిరం వద్ద గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణలో భాగంగా శుక్రవారం రోజున ఈ కుస్తీ పోటీలను నిర్వహించారు. గ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుస్తీ పోటీలు నిర్వహించడానికి ఏర్పాటు చేసిన స్థలానికి చేరుకునీ కుస్తీ పోటీలను ప్రారంభించారు. కుస్తీ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ కుస్తీ పోటీలకు ఇతర రాష్ట్రాల లోని గ్రామాల నుండి మల్ల యోధులు వస్తారని, ఈసారి ఢిల్లీ నుండి మహిళా మల్ల యోధురాలు రావడం జరిగిందని అన్నారు. కాగా మొదటి విజేతగా మహా రాష్ట్రలోని నాందేడ్ నుండి వచ్చిన మల్లయోధుడికి 10 తులాల వెండి కడెంను, ఢిల్లీ నుండి వచ్చిన మహిళా మల్ల యోధురాలు విజయం సాధించటంతో ఆమె కు 3 వేల రూపాయల నగదును అందజేయడం జరిగింది. అలాగే మహిళా మల్లయోధురాలీని ప్రశంసించారు. ఈ జాతరను, కుస్తీ పోటీలను తిలకించడానిక గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొనకంటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు బి. సంజీవ్, ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు, కోశాధికారి ఎం అబ్బయ్య, ఉప కార్యదర్శి గణేష్, పిఎసిఎస్ చైర్మన్ దొనకంటి రాజారెడ్డి,మజీ సర్పంచ్ శంకర్, పోతిరెడ్డి, సుదర్శన్, మేడి రవి, హైమద్, సాయిలు రామయ్య, డి సాయిలు, నారాయణరెడ్డి కృష్ణారెడ్డి నాగభూషనం రెడ్డి, సతీష్ గౌడ్ తదితర గ్రామ ప్రముఖులు యువత గ్రామ ప్రజలు మల్ల యోధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

* **కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్**



అంబర్ పేట, ఏప్రిల్ 11, సమయం న్యూస్: ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ సూచనల మేరకు అంబర్ పెట్ డివిజన్ నుండి కార్యకర్తలు భారీగా తరలిరావాలని తెలియజేసిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఈ విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ పటేల్ నగర్ లోని తన కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకొని ఈనెల 27న నిర్వహించే సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే
# 199వ జయంతి బోధన్‌లో ఘనంగా నిర్వహణ



బోధన్ పట్టణం, 11 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బోధన్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి 2025లో ఘనంగా నిర్వహించబడింది. బీసీ సంక్షేమ సంఘ నాయకులు మహాత్మ జ్యోతిబా పులే చిత్రపటానికి పూలమాలలు, పుష్పాక్షతలు వేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, జ్యోతిబా పూలే బహుజనుల విద్యాభివృద్ధికి, మహిళల హక్కుల కోసం జీవితాంతం పాటుపడ్డ మహానుభావులని కొనియాడారు. ఆయన ఆశయాలను సాకారం చేయాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరివెను సంతోష్, బహుజన నాయకులు దుప్ సింగ్, విద్యాసాగర్, శంకర్ గౌడ్, జాదవ్ ప్రవీణ్, జక్కా సంజీవ్, బొద్దు శంకర్, వరదయ్య, సాగర్, జాకీర్, మోచి శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

